# అనుబంధపు పాఠాలు బి

# రోమా పత్రిక అవుట్‌లైన్

పరిచయం (1:1-17)

- I. సిద్ధాంతపరమైనవి (1:18-8:39)
  - A. నేరారోపణ (1:18-3:20)
    1. అన్యజనులు
    2. యూదులు
  - B. నీతిమంతులుగా తీర్చబడడం (3:21-5:21)
  - C. పరిశుద్ధపరచబడడం (6:1-7:25)
  - D. మహిమపరచబడడం (8:1-39)

- II. అభ్యాస సంబంధమైనవి (9:1-15:13)
  - A. వివరణ (9:1-11:36)
    1. ఇశ్రాయేలుతో చేయబడిన వాగ్దానాలతో విశ్వాసంవలన నీతిమంతులుగా తీర్చబడడమనేది సమాధానపరచబడింది
    2. విశ్వాసంవలన నీతిమంతులుగా తీర్చబడడం దేవుని విశ్వాస్యతతో సమాధానపరచబడింది
  - B. వర్తింపు (12:1-15:13).

ముగింపు (15:14-16:27)

# విడిపోకుండ భిన్నాభిప్రాయం కలిగియుండు

## (రోమా 14)

### అభిప్రాయానికి చెందినవా?

**సంఘములో**

సంఘంలోను జనులకు భిన్నాభిప్రాయములు ఎల్లప్పుడు ఉండేయి, అవి ఎల్లప్పుడు ఉంటాయి. ఈ భిన్నాభిప్రాయాలలో కొన్ని సిద్ధాంత సంబంధమైనవి. "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము" హృదయపూర్వకంగా పోరాడాలని యూదా రాశాడు (యూదా 3). అయినప్పటికి, స్థానిక సంఘాల్లో వచ్చే ఎక్కువ కలవరాలు అభిప్రాయానికి చెందినవాటి మీద వస్తాయి. విశ్వాస సంబంధం కాని సంగతుల మీద భిన్నాభిప్రాయం కలిగినప్పుడు క్రైస్తవులు ఎలా ప్రవర్తించాలో రోమా 14లో పౌలు చెప్పాడు. క్రీస్తునందున్న సహోదర సహోదరీలుగా, సంఘం విభజింపబడకుండ ఎలా భిన్నాభిప్రాయం కలిగియుండాలో మనం నేర్చుకోగలం.[1]

**సమాజంలో**

పౌలు అక్కర సంఘంలోని పొందిక లేమికి సంబంధించినది, కాని సూచింపబడిన సూత్రాలు ఏ పరిస్థితిలోనైనా జనులతో ఎలా సమ్మతితో నడవాలో తెలుపుతున్నాయి.[2] ఇతరులను అంగీకరించే సూత్రాలు, యితరులను కట్టడం, యితరులను ఆనందింప జేయడం ఏ వివాహానికైనా మేలు చేస్తుంది. ఈ భావాలు వ్యాపారంలోను, సమాజాల్లోను, రాజకీయ పరిధుల్లో సయితం ఒత్తిడులను తగ్గిస్తుంది. "మన మాటే చెలామణి కావాలని నిగ్గదీయడం తండ్రి బిడ్డల సమస్యలకు; భార్యాభర్తల మధ్య సమస్యలు విడాకులకు దారి తీయడం; కలహాలు, యుద్ధాలు జరిగే జాతీయ, అంతర్జాతీయ సమస్యలకు దారి తీస్తుందని" Jim McGuiggan వ్రాశాడు.[3]

### విశ్వాసానికి చెందినవా?

రోమా 14ను అసమ్మతికి కఠినంగా వర్తింపజేయక ముందు, అది అభిప్రాయానికి చెందిన సంగతియని స్థాపించబడాలి. అయినా, సిద్ధాంతపరమైన విషయాలు చర్చించు కోవలసినట్టయితే ఈ లేఖన భాగమునుండి సహోదరునితో ఏ సమయంలోనైనా అసమ్మతికి సంబంధించిన సాధారణ సూత్రాలను తీసికోవచ్చని నేను నమ్ముతున్నాను. క్రింద కొన్ని ఉదాహరణలున్నాయి; నీవు యింకా ఎక్కువైనవి కనుగొనవచ్చు.[4] (నాకు

ఈ జ్ఞాపకాలు కావాలి; నీకు కూడ కావలసియుండవచ్చు.)

### ఒప్పింపబడి నిలకడగా ఉండు[5]

మొదట, ఈ విషయాన్ని నీవు అర్థం చేసికొనే సహాయం దేవుడనుగ్రహించునట్లు దేవుని వాక్యాన్ని శ్రద్ధగా చదవాలి, హృదయపూర్వకంగా ప్రార్థించాలి. మనం వ్యక్తిగతంగా ఒప్పించబడాలి (14:5బి); మరియు మన నమ్మకాల్లోను, ఉపదేశాల్లోను, చర్యలలోను నిలకడగానుండ ప్రయాసపడాలి (14:23).

### దయగాను, సానుభూతిగాను ఉండాలి

మన తీర్మానాలతో ఎవరేని సమ్మతించకపోయినట్టయితే, అతని పట్ల ప్రేమగలిగి నడుచుకొనడానికి తీర్మానించుకుందాం (14:15ఎ). "క్రీస్తు ఎవరికొరకు చనిపోయెనో" అతడు వారిలో ఒకడు గదా (14:15సి). క్రీస్తునందున్న మన సోదరులను సోదరీలను మనం ప్రేమించినట్టయితే, వారిని మనం గౌరవంతో చూస్తాం (14:10బి). తీర్పరులమై యుండడానికి బదులు (14:10ఎ), వారు చెప్పేదానంతటికి మనం శ్రేష్ఠ సాధ్యమైన విధానంలో భాష్యం చెప్పుదాం.

మనం ఎంతటి యథార్థవంతులమో, ప్రభువును ఎంతగా సేవించ ప్రయాసపడు తున్నామో, వారును అట్టివారనే నమ్ముతూ మనం ఏ చర్చిలోనికైనా ప్రవేశించుదాం (14:8). వేరే దృక్పథాన్ని మనం గ్రహించడానికి మిక్కిలి ప్రయాసపడి ఆ భావంలో ఉన్న బలమైన విషయాలను గుర్తించడానికి యిష్టపడదాం.

### లక్ష్యంతోను, అక్కరతోను ఉండాలి

మనం చేసేదానంతటిలో, సహోదరుని గాయపరచడానికి గాని, నిరాశపరచ డానికి గాని మనం ఎన్నడూ ప్రయత్నించకూడదు (14:20ఎ, 21). అన్నిటికి పైగా, స్థానిక సంఘంలో విభజనకు గాని, ప్రభువు నామము "దూషణపాలు" అవడానికి గాని మనం బాధ్యులం కాకుండ ఉండ చూచుకుందాం (14:16). ప్రభువు సహాయంతో "సమాధానమును, పరస్పర క్షేమాభివృద్ధియు కలుగజేయువాటినే ఆసక్తితో అనుసరింతము" (14:19).

## ముగింపు

అధ్యాయం 12లో పౌలు యిలా అన్నాడు, "శక్యమైతే మీ చేతనైనంతమట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి" (18 వచనం). మనం ఎంత ప్రయాసపడినా, సహోదరునితో సమాధానంగా ఉండడం అసాధ్యమౌతుంది. కొన్ని సార్లయితే, "మీరు నేర్చుకున్న బోధకు వ్యతిరేకముగా భేదములను ఆటంకములను కలుగజేయువారి యొద్దనుండి" "తొలగిపోవలసివస్తుంది" (16:17). మనం సహోదరునితో సమ్మతించనప్పుడు రోమా 14లోని సూత్రాలను వర్తింపజేయి. ఆలాటి అవకాశాలు కొద్దిగాను, దూరమయ్యేలాగునను చూడు. నా సహోదరుడు Coy యిలా రాశాడు,

[రోమా 14ను చదవడంనుండి] ఒక విషయం నిశ్చయమైనట్టు కన్పిస్తుంది: మనకును మన సహోదరులకును మధ్య సహవాసపు గీతలు గీయడానికి బహుగా వెనుకాడదాం. మనతో భిన్నాభిప్రాయం కలిగియున్న సహోదరునితో సహితం సహజంగాను, ప్రేమగాను మసలుకుందాం. తాను అవలంభించే దోషం యొక్క స్వభావాన్ని బట్టి అతనిని సహోదరునిగా అంగీకరించలేని తీర్మానం చివరిగా చేయవలసి వస్తే, అది కూడా బహు అయిష్టంతోను, దుఃఖంతోను, కన్నీటితోను అయ్యుండాలి.[6]

---

సూచనలు

[1]"సంఘం విభజింపబడకుండ క్రైస్తవులు ఎలా భిన్నాభిప్రాయం కలిగియుండవచ్చు" ట్రూత్ ఫర్ టుడే (జూన్ 1989): 35–39. [2]చర్చను పౌలు కొనసాగిస్తూ "పొరుగువాడు" (15:2) అనే పదమును ఉపయోగించాడు, విశాలమైన అన్వయాన్ని చేయవచ్చునని చూపాడు. [3]Jim McGuiggan, *The Book of Romans,* Looking Into The Bible Series (Lubbock, Tex.: Montex Publishing Co., 1982), 403. [4]వాక్యమును ఆధారం చేసుకొని నీ స్వంత సలహాలను తెలుపుము. వాక్యమునకు అనుగుణంగా లేనివాటిని తీసివేయుము. [5]The points used in this section of the lesson were adapted from Larry Deason, *"The Righteousness of God": An In-depth Study of Romans,* rev. (Clifton Park, N.Y.: Life Communications, 1989), 312, and Charles R. Swindoll, *Relating to Others in Love: A Study of Romans 12-16* (Fullerton, Calif.: Insight for Living, 1985), 40. [6]Roper, 37.

# క్రైస్తవులు పాత నిబంధనను ఉపయోగించడం

## (రోమా 15:4)

రోమా 15:4లో పౌలు యిలా అన్నాడు, "ఏలయనగా ఓర్పువలనను, లేఖనముల వలని ఆదరణవలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడిన వన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడెను." ముందుగా గుర్తించినట్టు, "పూర్వమందు వ్రాయబడియున్నవి" మరియు "లేఖనములు" అనేవి పాత నిబంధన అని మనం పిలిచేదాన్ని సూచిస్తున్నాయి.[1] క్రొత్త నిబంధన రచనలు సహితం "లేఖనములని" పిలువబడ్డాయి (2 పేతురు 3:16 చూడు), కాని అనేక సంవత్సరాలుగా ఆది క్రైస్తవులకున్న లేఖనాలు పాత నిబంధన మాత్రమే. (క్రొత్త నిబంధన లేఖకులు రచనలు వ్రాయడా నికిని, ప్రతులు చేయబడడానికిని, సంఘముల మధ్య త్రిప్పబడడానికిని, చివరిగా ఒకే వాల్యూమ్‌గా సేకరించబడడానికిని కాలం పట్టింది.)

### మన మూలవాక్యంనుండి పాఠాలు

రోమా 15:4నుండి అనేక పాఠాలను ఏరుకోవచ్చు. మన మూల వాక్యంలో చెప్పబడిన లేక గుప్తం చేయబడిన కొన్ని సత్యాలు ఈ క్రింద యివ్వబడ్డాయి.

#### వ్రాయబడిన వాక్యం యొక్క ప్రాముఖ్యత

వ్రాయబడిన వాక్యాన్ని కొందరు తక్కువగా లెక్కించుతారు. పౌలుకైతే "పూర్వమందు వ్రాయబడిన వాటిమీద ఎంతో నమ్మకముంది." "వ్రాయబడియున్నది" అని రోమా పత్రికలో అతడు మాటి మాటికన్నాడు (1:17; 3:4, 10; 4:17; 8:36; 9:13, 33; 10:15; 11:8, 26; 12:19; 14:11; 15:3, 9, 21; 4:23; 15:4 చూడు). వ్రాయ బడిన వాక్యం నేటికిని అతి ప్రాముఖ్యమైనది. వ్రాయబడిన దానిద్వారా, యేసునందు విశ్వసింప వస్తున్నాం (యోహాను 20:30, 31).

#### వ్రాయబడిన వాక్యపు దైవ ప్రేరేపణ

"లేఖనం" అనే పదం *graphe* ("రచనలు") అనే బహు వచనపు పదంనుండి వచ్చింది. క్రొత్త నిబంధన కాలం వచ్చేసరికి, *graphe* అనే పదాన్ని యూదులు దైవ ప్రేరేపిత రచనలకు వాడనారంభించారు (2 తిమోతి 3:16, 17 చూడు). రోమా పత్రికలో ముందుగా, "*పరిశుద్ధ* లేఖనములు" అని పౌలు పలికాడు (1:2; నొక్కి చెప్పింది నాది).

మన మూల వాక్యంలో, లేఖనముల ద్వారా కలుగు ఆదరణ లేక ప్రోత్సాహాన్ని గూర్చి మాట్లాడాడు (15:4), మనకు ఆదరణనిచ్చువాడు దేవుడేయని అతడు చెప్పాడు (5 వచనం). మనలను ఆదరించే లేఖనములను ప్రసాదించినవాడు దేవుడేయని మనం తీర్మానించుదాం. రోమీయులకు వ్రాసిన తన పత్రికను పౌలు పాత నిబంధన లేఖనాలతో చుట్టాడు ఎందుకంటె అవి దేవుని యొద్దనుండి వచ్చినవని అతడు నమ్మాడు.

### వ్రాయబడిన వాక్యం లయపరచబడనిదైయుంది

లేఖనముల మూల వాక్యం ఎంతగా చెరుపబడిందంటే ఆదిలోని అసలైన వాక్యమేదో తెలిసికొనడానికి వీలుపడనంతగా చెడిపోయిందని సందేహవాదులు చెప్పుతూ ఉంటారు. అది నిజమని పౌలు నమ్మలేదు. Jim McGuiggan యిలా రాశాడు,

> (పూర్వీకుల వద్దనుండి) లేఖనాలు మనకు ఎంత నిక్కచ్చిగా అందింపబడ్డాయంటే మనం చదివే దానిమీద మనం ఆధారపడవచ్చునని పౌలు అంగీకరించాడు. నిరీక్షణ లేనంతగా బైబిలు చెరుపబడితే ఏమి జరుగుతుంది? క్రొత్త నిబంధన లేఖకులు వాటిని అంత సులభంగా కోట్ చేసి, వాటికి మన శ్రద్ధనిమ్మని వారు మనలను కోరేవారే కారు.[2]

తన వాక్యాన్ని భద్రపరచడానికి దేవుడు వాగ్దానం చేశాడు, మరియు ఆయన దాన్ని నిలబెట్టుకున్నాడు. అది నశింపజేయబడనిది (మత్తయి 24:35; 1 పేతురు 1:23 చూడు).

### వ్రాయబడిన వాక్యపు ఆదేశం

రోమా 15:4లో పౌలు యొక్క ప్రాథమిక ఉద్దేశం పాత నిబంధన లేఖనాలు యూదుల కొరకు మాత్రమే గాక అవి క్రైస్తవులకు బోధ కలుగుటకును వ్రాయబడి నట్టు చెప్పడమైయుంది. కొరింథీయులకు వ్రాసినప్పుడు కూడ అదే విషయాన్ని అతడు చెప్పాడు. అరణ్యంలో ఇశ్రాయేలీయులను గూర్చి విస్తరించిన ఉదాహరణ నిచ్చిన పిమ్మట, అతడిలా అన్నాడు, "ఈ సంగతులు దృష్టాంతములుగా వారికి [ఇశ్రాయేలీయులకు] సంభవించి, యుగాంతమందున్న మనకు [క్రైస్తవులకు] బుద్ధి కలుగుటకై వ్రాయబడెను" (1 కొరింథీ యులకు 10:11). Douglas J. Moo యిలా రాశాడు,

> నైతిక ఉపదేశానికి పాత నిబంధన నేరైన మూలం యిక ఎన్నటికి కాకపోగా ([రోమా] 6:14, 15; 7:4-6 చూడు), రక్షణ చరిత్రను విశ్వాసులు అర్థం చేసికొనడానికిని మరియు దేవుని నూతన నిబంధన ప్రజలుగా వారి బాధ్యతలు ఎరగడానికిని సహాయపడే కేంద్ర పాత్రను అది వహించుతూ కొనసాగుతుంది.[3]
>
> ధర్మశాస్త్రం యొక్క నేరైన అధికారం కొనసాగడం "లేదు" అని పౌలు అనేదానితో పాత నిబంధన విలువ కొనసాగుతుందనేదానితో బిగ్గరగా "అవును" అనేది జతకూడింది. ...[4]

పౌలు రోమీయులకు వ్రాసే సమయంలో తనతోకూడనున్నవారిలో ఒకడు తిమోతి (16:21). యువకుడైన సువార్తికునికి తరువాత పౌలు వ్రాసిన మాటలివి:

> క్రీస్తుయేసునందుంచవలసిన విశ్వాసముద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను [పాత నిబంధన] బాల్యమునుండి నీ వెరుగుదువు గనుక, నీవు నేర్చుకొని రూఢియని తెలిసికొన్నవి యెవరివలన నేర్చుకొంటివో ... వాటియందు నిలుకడగా ఉండుము. దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము [పాత, క్రొత్త నిబంధన] ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమైయున్నది (2 తిమోతి 3:14-17).

## పాత నిబంధననుండి పాఠములు

మొదటి శతాబ్దంలో పాత నిబంధన అపార్థం చేయబడింది (1 తిమోతి 1:4 చూడు), మరియు అది మన దినాల్లో కూడ అపార్థం చేయబడింది - సబ్బాతును సమర్థించడానికి (ఏడవ దినం) నేడు ఆచరించడం, ఆరాధనలో వాయిద్య సంగీతం, మరియు యితర పాత నిబంధన ఆచారాలు. అయినా, ఆరు న్యాయబద్ధమైన పాత నిబంధన ఉపయోగాలు నేడు ఉన్నాయి.

### ఆదిని గూర్చిన ప్రశ్నలకు బదులిచ్చుటకు

విశ్వం ఎక్కడనుండి వచ్చింది? "సృష్టి ఆరంభానికి" క్రొత్త నిబంధన, పాత నిబంధనను సూచిస్తుంది (మార్కు 10:6). జనులు ఎలా ఉనికిలోనికి వచ్చారు? "సృజించినవాడు ఆదినుండి వారిని పురుషునిగాను స్త్రీనిగాను సృజించెననియు" ప్రభువైన యేసు అన్నారు (మత్తయి 19:4; ఆదికాండము 1:27 చూడు). "ఇందు విషయమై - ఆదామను మొదటి మనుష్యుడు జీవించు ప్రాణి ఆయెనని వ్రాయబడి యున్నదని" పౌలు చెప్పాడు (1 కొరింథీయులకు 15:45; ఆదికాండము 2:7 చూడు). ఆదికి సంబంధించిన ప్రశ్నలకు బదులివ్వడానికి క్రైస్తవుడు ఆదికాండమునకు వెళ్లి ప్రభువైన యేసును అపొస్తలుడైన పౌలును చేసినట్లు తానును క్షేమమైన చోట ఉన్నాడని ఎరుగుతాడు.

### యేసు దేవత్వాన్ని రుజువు చేయడానికి

విశేషమైన ఆయన బోధలు (యోహాను 7:46), ఆయన పాప రాహిత్యత (యోహాను 8:46), ఆయన అద్భుతాలు (యోహాను 10:25), శతాబ్దాల్లోగుండ కొనసాగుతున్న ఆయన ప్రభావం (అపొస్తలుల కార్యములు 4:13), సాటిలేని త్యాగపూరితమైన ఆయన ప్రేమ (యోహాను 10:11) యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని నమ్మడానికి అనేక రుజువులు కార్యం జరిగిస్తాయి. ఏదియెలాగున్నా, క్రొత్త నిబంధన వక్తలును, లేఖకులును పాత నిబంధనలోనుండి ఆధారాలు మిక్కిలి గొప్ప రుజువుగా ఆకట్టుకొంది. యేసు భూమిమీద ఉండగా, ఆయన "మోషేతోను సకల ప్రవక్తలతోను" ఆరంభించి

"తన్నుగూర్చి లేఖనములయందు వ్రాయబడినవాటిని గూర్చి" తన శిష్యులకు సూచించారు (లూకా 24:27; నొక్కి చెప్పింది నాది). Chris Bullard యిలా అన్నాడు, "నీవు పాత నిబంధనను చదివి నీడల్లో యేసు నిలిచియున్నట్టు చూడలేకపోయినట్ట యితే, నీవు మరలా దాన్ని చదవడం మంచిది."[5]

సంఘ స్థాపనానంతరం (స్థాపన తరువాత) క్రీస్తు వారిని ఘనపరచడానికి దైవ ప్రేరేపితులైన వక్తలు నిలకడగా పాత నిబంధనకు అప్పీల్ చేశారు (అపొస్తలుల కార్యములు 2; 3; 4; 7; 8; 10; 13; 17ల్లోని ప్రసంగాలను చూడు).

**మాదిరి స్టడీవలన విశ్వాసాన్ని కట్టం**

పాత నిబంధన, క్రొత్త నిబంధన యొక్క మాదిరులు ఛాయలతో నింపబడింది (హెబ్రీయులకు 10:1 చూడు). (హెబ్రీ పత్రిక వంటి) కొన్ని క్రొత్త నిబంధన భాగాలను పాత నిబంధన జ్ఞానం లేకుండ గ్రహించడం కష్టమైయుంటుంది.

మెస్సీయ అవతరించడానికి సంబంధించిన ముమ్మందు రూప చిత్రాలు పాత నిబంధన మాదిరులలోను, ఛాయల్లోను ఉన్నాయి. వాటిలో ఒకటి పస్కా (పశువు) గొఱ్ఱెపిల్ల (నిర్గమకాండము 12:21; యోహాను 1:29; 1 పేతురు 1:19). తక్కినవి యాకోబు దర్శనపు నిచ్చెన (ఆదికాండము 28:12; యోహాను 1:51), అరణ్యంలోని యిత్తడి సర్పము (సంఖ్యాకాండము 21:8; యోహాను 3:14), మరియు యూదుల ప్రధాన యాజకుడు (హగ్గయి 1:14; హెబ్రీయులకు 4:14).

మరల, అనేక క్రొత్త నిబంధన ఉపదేశాలు పాత నిబంధనయందు ముమ్మందు రూపాలుగా చిత్రింపబడ్డాయి. క్రైస్తవులు నేడు నోవాహునాటి జలప్రళయాన్ని గూర్చి చదివినప్పుడు (ఆదికాండము 6–9), క్రొత్త నిబంధన బాప్తిస్మాన్ని గూర్చియు (1 పేతురు 3:20, 21) లోకాంతమును గూర్చియు (2 పేతురు 3:3–7) మనం గుర్తు చేయబడ్డాం. ఉదాహరణలు ఎన్నైనా యివ్వవచ్చు (గలతీయులకు 4:21–31; 1 కొరింథీయులకు 10:1–12 చూడు).

**నిబంధన పోలికలను చూడడానికి**

వాటి మధ్యనున్న పోలికలచే ఒప్పింపబడకుండ క్రొత్త, పాత నిబంధనలను ఎవడును చదువనేరడు. కొన్న ప్రాథమిక సూత్రాలు మార్పు లేకుండా ఉంటాయి. నరుడు రొట్టెవలన మాత్రమే జీవించలేడు అనేది యింకను సత్యమే, దేవుని పరీక్షించకూడదు, అద్వితీయ సత్య దేవుని ఆరాధించాలనేది నిజమే (ద్వితీయోపదేశకాండము 8:3; 6:16, 13; మత్తయి 4:4, 7, 10). ఇప్పుడు కూడా దేవుడు "పెదవులతో ఘనపరచడాన్ని" అంగీకరింపడు (యెషయా 29:13; మార్కు 7:6), ఇప్పటికి యింకను "రెండు గొప్ప ఆజ్ఞలున్నాయి" (ద్వితీయోపదేశకాండము 6:5; లేవీయకాండము 19:18; మత్తయి 22:37–39).

క్రొత్త నిబంధన ఉపదేశాన్ని దిట్టపరచడానికి మనం పాత నిబంధనకు వెళ్లగలం. సువార్త ప్రకటించేవారి సపోర్టుకొరకు యిలా చేశాడు (1 కొరింథీయులకు 9:9,

10, 14; ద్వితియోపదేశకాండము 25:4). పక్షపాతమనే పాపాన్ని ఉపదేశించడానికి యాకోబు యిలా చేశాడు (యాకోబు 2:1-11; లేవీయకాండము 19:18సి; నిర్గమకాండము 20:13, 14).

**నిబంధన తారతమ్యాలు చూడడానికి**

రెండు నిబంధనల మధ్య తారతమ్యాలు కూడా ఉన్నాయనుకో. క్రీస్తు రాజ్యము యొక్క నూతన సూత్రాలు కొట్టివేయబడిన పాత నిబంధన చట్టాల పూర్వగాథకు వ్యతిరేకంగా చూచినప్పుడు ఎంతో రిలీఫ్‌పొందినట్టు ఉంటుంది. "... చెప్పబడిన మాట మీరు విన్నారు గదా" "నేను చెప్పినదేమనగా" అని కొండమీద ప్రసంగంలో యేసు మాటిమాటికి అన్నారు (మత్తయి 5:21, 22, 27, 28, 31, 32, 33, 34, 38, 39, 43, 44).

అనేక ఉదాహరణలు చెప్పవచ్చు. క్రీస్తు ఆ ప్రధాన యాజకులవలె మొదట "తన సొంత పాపములకొరకు తరువాత ప్రజల పాపముల కొరకును దినదినము బలులను అర్పింపవలసిన అవసరము గలవాడు కాడు; తన్నుతాను అర్పించుకొన్నప్పుడు ఒక్కసారే యీ పనిచేసి ముగించెను" (హెబ్రీయులకు 7:27). రోమా 12లో పౌలు యిలా అన్నాడు: మనమికమీదట చనిపోవు జంతువుల బలులు గాక, "పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మన శరీరములను ఆయనకు సమర్పించు సేవ ఆయనకు యుక్తమైనది" (1 వచనం).

**మాదిరులను ప్రోత్సహింపబడడానికి**

రోమా 15:4లో పౌలు ప్రత్యేకించి పాత నిబంధన లేఖనాలు మనకు యివ్వగల ప్రోత్సాహాన్ని, ఆదరణను గూర్చి నొక్కి చెప్పాడు. ఉపదేశించడానికిని, హెచ్చరించడానికిని క్రీస్తు ప్రభువు పాత నిబంధన ఉదాహరణలను విడువక యిచ్చారు. ఆయన నోవాహును గూర్చి (ఆదికాండము 6-9; మత్తయి 24:37, 38); లోతును, అతని భార్యను గూర్చి (ఆదికాండము 19; లూకా 17:28, 29, 32); సొలొమోనును గూర్చి, షేబ దేశపు రాణిని గూర్చి ("దక్షిణ దేశపు") (2 దినవృత్తాంతములు 9:1-12; లూకా 11:31; మత్తయి 12:42); ఏలీయా మరియు విధవరాలును గూర్చి (1 రాజులు 17; లూకా 4:26); ఎలీషా నయమానులను గూర్చి (2 రాజులు 5; లూకా 4:27) మాట్లాడారు.

పాత నిబంధన విలువలలో ఒకటేమంటే, దేవునికి లోబడుటలోను, అవిధేయులగుటలోను వచ్చే కడపటి బహుమానాలు వాగ్దానం చేయబడ్డాయి, హెచ్చరికలివ్వబడ్డాయి. క్రొత్త నిబంధన వ్రేళ్లమీద లెక్కింపగల ఉదాహరణలు - విధేయులైనా, అవిధేయులైనా - వారి గతి చూపబడింది (అపొస్తలుల కార్యములు 5:1-11 చూడు). మరోవైపు, పాత నిబంధన రమారమి 1000 సంవత్సరముల పైబడిన కాలంలో వ్రాయబడింది. దేవుని వాక్యాన్ని అనుసరించినవారు, అనుసరించడంలో తప్పిపోయినవారు - వారికి ఏమి సంభవించిందనే వాస్తవాలతో అది నింపబడింది. తనకు విధేయులైనవారిని

దేవుడు దీవించిన ఉదాహరణలు ఉన్నాయి (హెబ్రీయులకు 11). అవిధేయులైనవారికి నాశనం కలుగుట కూడ మనం నేర్చుకుంటాం (1 కొరింథీయులకు 10:1–12).

## ముగింపు

నేడు, మనం క్రొత్త నిబంధనకు లోనైనవారం. అయితే పాత నిబంధన మనకు విలువలేనిదని దాని అర్థం కాదు. మనమింకను దాన్ని చదువుతూ పఠించాలి. "ఏలయనగా ఓర్పువలనను, లేఖనములవలని ఆదరణవలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడినవన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడియున్నవి" (రోమా 15:4).

---

సూచనలుగ

[1]హెబ్రీయులకు వ్రాసిన పత్రిక యొక్క రచయిత రెండు నిబంధనలకు గల వ్యత్యాసమును వివరిస్తూ, మొదటి నిబంధన రెండవ నిబంధన (హెబ్రీ 8:7) అని అన్నాడు. రెండవ నిబంధనను "మరణశాసనం" (9:15ను చూడు; KJV), "మొదటి నిబంధనను" పాల్‌ది అని అన్నాడు (8:13ను చూడు). [2]Jim McGuiggan, *The Book of Romans,* Looking Into The Bible Series (Lubbock, Tex.: Montex Publishing Co., 1982), 412. [3]Douglas J. Moo, *Romans,* The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 2000), 471. [4]Ibid, 474. [5]Chris Bullard, "A Man with a Mission," sermon preached at Overland Park church of Christ, Overland Park, Kansas, 13 January 1991, cassette.

| క్రైస్తవులు పాత నిబంధనను ఉపయోగించడం | |
|---|---|
| ఆరంభములను గూర్చిన ప్రశ్నలకు జవాబులివ్వడానికి | విశ్వాన్ని గూర్చి:<br>మార్కు 10:6<br>జనులను గూర్చి:<br>మత్తయి 19:4; 1 కొరింథీయులకు 15:45 |
| యేసు దేవత్వాన్ని నిరూపించడానికి | యేసు:<br>లూకా 24:47<br>యితరులు:<br>అపొస్తలుల కార్యములు 2; 3; 4; 7; 8; 10; 13; 17 |
| పోలికలను పఠించడంవలన విశ్వాసాన్ని నిర్మించడం | యేసు సూచింపబడిన తీరు:<br>గొఱ్ఱెపిల్ల, వగైరా.<br>క్రొత్త నిబంధన ఉపదేశం ముందుగా సూచింపబడిన తీరు:<br>జలప్రళయము, వగైరా. |
| నిబంధన పోలికలను చూడడానికి | మారని సూత్రాలు:<br>మత్తయి 4<br>క్రొత్త నిబంధన ఉపదేశం బలపరచబడింది:<br>1 కొరింథీయులకు 9 |
| నిబంధన వ్యత్యాసాలను చూడడానికి | యేసు:<br>మత్తయి 5<br>యితరులు:<br>2 కొరింథీయులకు 3:3; రోమా 12:1 |
| ఉదాహరణలచే ప్రోత్సహింపబడడానికి | విధేయత:<br>హెబ్రీయులకు 11<br>అవిధేయత:<br>1 కొరింథీయులకు 10 |

# నాగరికతలు పొసగనప్పుడు

## (రోమా 15:7-13)

మొదటి శతాబ్దంలో లోతైన అగాధము యూదులను, అన్యజనులను వేరుచేసేది. రెండు గుంపులకు సంబంధించిన జనులు రోములో వాసం చేస్తున్నప్పటికిని, వారి పూర్వ గాధలు బాగా వేరైనవైయుండేవి: వారి విలువలు ఒకే రకమైనవి కావు; వారి దృక్పథాలు ఎంతో దూరంగా ఉండేవి. యూదులు అన్యజనులు క్రైస్తవులుగా మారినప్పుడు, వారి పెంపకంలోనుండి వచ్చిన "చేసేవి" "చేయకూడనివి" అనేవాటితో వారు సంఘంలోనికి వచ్చారు. కాలక్రమంలో, దేవుని చిత్తాన్ని గ్రహించుకొనడంలోనికి అనేక సంగతులు పరిపక్వమయ్యాయి. కాని, ఈ మధ్య కాలంలో, ఒకే స్థానిక సంఘంలో వారు ఎలా సర్దుకుపోవాలి? రోమా 15:7-13లో పౌలు ఈ విషయాన్ని చర్చించాడు.

నేటి సంఘంలో మనకు యింకను నాగరికతల వ్యత్యాసాలున్నాయి. ప్రతి స్థానిక సంఘంలో దాని పరిమాణం ఎంతటిదైనా, ఆయా పూర్వ చరిత్రలనుండి సభ్యులు వస్తూ ఉంటారు:

- విద్యావంతులు, విద్య లేనివారు
- ధనికులు, పేదలు, మధ్య తరగతివారు
- ఆయా వర్గాలు, దేశాలవారు
- రాజకీయ స్వేచ్ఛాపరులు, సాంప్రదాయ పట్టుదలగలవారు
- నేటి లోకమును ఎరిగిన యువకులు మరియు వేరొక కాలంలో పెంచబడిన వృద్ధులు
- క్రైస్తవ విలువలతో పెంచబడినవారు, అట్టిది లేనివారు
- దేవుని వాక్య పరిచయమున్నవారు, లేనివారు, తప్పుగా నేర్పు పొందినవారు

రోమా 14:1-15:13లోని ఈ సందేశాలు పౌలు జీవిత దినాల్లో ఎలాగో ఆలాగే నేడును అవి సంబంధం కలిగినవైయున్నాయి: "ఒకరినొకరు అంగీకరించండి"; "ఒకని కొకడు క్షేమాభివృద్ధి కలిగించుకొనండి"; "ఒకరినొకరు సంతోషపెట్టజూడండి."

ఒక నాగరికతతో పెదిగిన మిషినెరీలు మరో నాగరికతలో జీవించుచున్నప్పుడు, రోమా 14:1-15:13వరకు గల సందేశం తీక్షణంగా వెలుగులోనికి వస్తుంది. నూతన పరిసరము యొక్క ఆచార వ్యవహారములను మిషినెరీ స్పష్టంగా ఎరుగవలసియుంటుంది. "మీకున్న మేలైనది దూషణపాలు కాకుండునట్లు" అతడు ఏదంటే అది చేయకుండ చూచుకోవాలి (14:16). నా కుటుంబం ఆస్ట్రేలియాకు వెళ్లినప్పుడు, కొన్ని మాటలు, పదాలు వాడకుండ జాగ్రత్తపడ్డాం. ఉదాహరణకు, "under the weather" అని USలో

అంటే, ఒకడు బాగాలేడు లేక జబ్బుగా ఉన్నాడని అర్థం. ఆస్ట్రేలియాలో అధికంగా త్రాగి మత్తుడైనందువలన ఏర్పడిన అసౌకర్యం.

క్రొత్తగా ఒక ప్రాంతానికి వెళ్లినప్పుడు తెలియక స్థానికుల సామాజిక నిషేధాలను ఎలా ఉల్లంఘించారో మిషనెరీలు చెప్పగా నేను వింటూ వచ్చాను. తాను పని చేస్తున్న ప్రాంతంలో, ఎడమ చేతిని ఉపయోగించి ఎవనికైనా ఏదైనా యిస్తే, అది అవమానకర మైనట్టు ఒక మిషనెరీ చెప్పగా నేను విన్నట్టు గుర్తు. ఇతరుల సొత్తుల మీద కాంప్లిమెంటు చేయకూడదని తాను నేర్చుకున్నట్టు కూడా అతడు చెప్పాడు. ఆ సమాజంలో, కాంప్లిమెంటు చేస్తే, సొంతగాడు ఆ వస్తువును అభినందించినవానికి యివ్వవలసియుంటుందట.

ప్రతి జీవిత విధానానికి సంబంధించిన ప్రజలను తనయందు యిముడ్చుకోగల సామర్థ్యం సంఘానికి ఉంది. ప్రతి తరగతి విభేదాన్ని, ప్రతి నాగరికత పూర్వగాధను అది యిముడ్చుకోగలదు (గలతీయులకు 3:26–28 చూడు). అయినా, అది అనుకోకుండా సంభవిస్తుందని మనం తలంచకూడదు. ఇతరులు విషయాలను ఎలా చూస్తారో దాని విషయమై మనం సున్నితంగా (సెన్సెటివ్‌గా) ఉండాలి, ప్రేమతో ప్రోత్సాహకరంగా ఉండాలి. రోమా 14:1–15:13 హృదయానికి తీసికొనడంవలన మనం దేవుని ఒక్కటే కుటుంబమైయుంటాం.

# స్థానిక సంఘాల సహకారానికి బైబిలు నమూనా?

కొన్ని దశాబ్దాల క్రిందట, స్థానిక సంఘాల మధ్య ఉండవలసిన సహకారాన్ని తాము కనుగొన్నట్టు కొందరు సహోదరులు ప్రకటించారు. యెరూషలేమునకు పంపిన రెండు ఉపకార ద్రవ్యపు సమాచారాల మీద తమ ఉపదేశాన్ని వారు ఆధారం చేసికొన్నారు. మొదటి సంఘటన అపొస్తలుల కార్యములు 11:27–30; 12:25లో కన్పిస్తుంది. రెండవ దానిని గూర్చి మనం 1 కొరింథీయులకు 16:1–4; 2 కొరింథీయులకు 8; 9; మరియు రోమా 15:25–28, 31ల్లో చదువుతాం. ఈ విషయాన్ని నేను ఎవరితో చర్చించానో వారు ఈ క్రింది లక్షణాలు ఆ నమూనాలో ఉన్నాయని వక్కాణిస్తారు:

- ఒక స్థానిక సంఘం మరో స్థానిక సంఘానికి డబ్బు పంపడంలోని ఒకే కారణం – భౌతిక అవసరాల నిమిత్తం దయాళుత్వం.
- ఒక స్థానిక సంఘం మరొక స్థానిక సంఘానికి సహాయం పంపేది అత్యవసరత ఉంటేనే – మరియు ఎంత కాలం ఆ అత్యవసరత ఉంటుందో అంత కాలంవరకు మాత్రమే.
- ఎక్కువ మూలాధారాలున్న స్థానిక సంఘానికి తక్కువ మూలాధారాలున్న స్థానిక సంఘం డబ్బు పంపడం లేఖనానుసారం కాదు.

నమూనా అనబడే యిది విశ్వాస విషయంగా ప్రకటింపబడింది. దీనికి ప్రతిఫలంగా, ప్రభువు సంఘం యొక్క స్థానిక సంఘాలు విభజించబడ్డాయి. లోకంలోని పలు ప్రాంతాల్లో స్థానిక సంఘముల సమైఖ్యత ఈ స్థితివలన దెబ్బ తింటుందని నేను చెప్పబడ్డాను. ఈ “నమూనాను” నమ్మేవారి యథార్థత సందేహించకుండ, కొన్ని విషయాలు గమనించవలసి యుంటుంది. మొదటిగా, ఏ కారణంచేతనైనా ఒక స్థానిక సంఘం మరొక స్థానిక సంఘానికి డబ్బు పంపే విషయంలో నిర్వివాదమైన లేఖనపు ఉదాహరణ లేదు. నమూనా మూల వాక్యాలను జాగ్రత్తగా చదువు.[1]

- పౌలు చందా పోగు చేయడంలో ఉన్న ఒక కారణం భౌతిక అవసరతలు తీర్చడానికి. అయినా, ఆ చందా వెనుక దాగిన హేతువు ఆత్మ సంబంధమైన అవసరత: యూదుల్లోనుండి క్రైస్తవులైనవారిని, అన్యజనులలోనుండి క్రైస్తవులైనవారిని దగ్గరకు తెచ్చుట. ఒక స్థానిక సంఘం మరొక స్థానిక సంఘానికి సలహా పంపడం – ప్రేమను వ్యక్తపరచడానికి అనేది లేఖనానుసారం. అంటే, మేము మిమ్మును

సపోర్టు చేస్తాం, మీ క్షేమాన్ని కోరతాం అని చెప్పినట్టు.


- యెరూషలేములో నిశ్చయమైన భౌతిక అవసరత ఉంది. అయితే అది అత్యవసర పరిస్థితిగా వర్గీకరించడానికి ఏ సూచనా లేదు. యెరూషలేము కొరకు చందా పోగు చేయడానికి పౌలుకు – ఆరంభించి – ముగించడానికి పలు సంవత్సరాల కాలం పట్టింది. అత్యవసరాన్ని తీర్చే మార్గం అదియైయుండదు. యెరూషలేములోని క్రైస్తవులకు ఆర్థిక సహాయం కొనసాగవలసిన తీరులో ఉంది, అది అత్యవసర పరిస్థితి కాదు.
- యెరూషలేములో పరిశుద్ధుల మధ్య బీదలైనవారిని పౌలు సూచించాడు (రోమా 15:26; నొక్కి చెప్పింది నాది), యెరూషలేములోనికి అవసరమున్నట్టు గాని, లేక ఆర్థిక సహాయం పొందినట్టు గాని మనకు ఏ సూచనా లేదు. పైగా, యెరూషలేము లోని పరిశుద్ధులలో కొందరు పేదలైయున్నా (*ptochos* నుండి), వారికి సహాయం పంపినవారిలో కొందరు "నిరు [*bathos*] పేదలు [*ptochos*]" (2 కొరింథీయులకు 8:2; నొక్కి చెప్పింది నాది). గనుక ఎక్కువగా ఉన్నవారు తక్కువగా ఉన్నవారికి యిచ్చారన్నది పొందికతో కూడిన "మాదిరి" క్రొత్త నిబంధనలో లేదు.

క్రొత్త నిబంధన క్రైస్తవ్యాన్ని పునరుద్ధరించడానికి సమకట్టిన బైబిలు విద్యార్థులు ఒక స్థానిక సంఘం మరియొక స్థానిక సంఘానికి సహాయం చేయడంలో ప్రత్యేకింపబడిన సమూనాను చూడకుండగనే శతాబ్దాల తరబడి ఆ రెండు ఉపకారపు ఉదాహరణలను చదువుతునే ఉన్నారు. శాశ్వతంగా ఉండే స్థానిక సంఘముల సహకారానికి బద్ధులను చేసే నమూనాను పౌలు ఉద్దేశించినట్టు ఆ వర్ణనలలో ఏమీ లేదు.

---

సూచన

[1]తొలి సంఘటనలో ద్రవ్యం శిష్యులు పెద్దలకు పంపించారు (అపొస్తలుల కార్యములు 11; 12). రెండవ సంఘటనలో (రోమా 15; 1 కొరింథీయులకు 16; 2 కొరింథీయులకు 8; 9) సంఘము ధన సహాయాన్ని పరిశుద్ధులకు పంపారు. పౌలు, అతని జత పనివారు కలిసి యెరూషలేములో పంచిపెట్టియుండవచ్చు (2 కొరింథీయులకు 8:19, 20 చూడు). స్థానిక సంఘాలు ఒక్కొక్క క్రైస్తవులతో కూడింది గనుక స్థానిక సంఘమునుండి మరొక స్థానిక సంఘానికి సహాయం పంపియుండవచ్చు. అది వాస్తవమైయున్నప్పటికి, అది "సమూచితమైన ఆలోచన" అయినప్పటికి దానిని బంధించే మాదిరిగా చేయరాదు.




**పౌలు రోమీయులకు వ్రాసేటప్పుడున్న రోమా సామ్రాజ్యం**

# నీ యింట సంఘం స్థాపించడం ఎలా

మీ సమాజంలో క్రీస్తువారి స్థానిక సంఘం లేనట్టయితే, నీ యింట క్రమబద్ధమైన, నమ్మకమైన ఆరాధనను ఆరంభించవచ్చు. సంఘం ఎక్కడ కూడుకుంటుందనే దాని విషయంలో దేవునికి పట్టింపు ఉండదు. ఒక ప్రత్యేకమైన బిల్డింగులోనో, దేవాలయంలోనో ఆరాధన చేయుమని క్రొత్త నిబంధనలో ఆజ్ఞ ఏదియు లేదు. యేసు నామమున యిద్దరు ముగ్గురు ఎక్కడ కూడతారో అక్కడ లేఖనానుసారమైన ఆరాధన జరుగగలదు (మత్తయి 18:20).

మొదటి శతాబ్దపు సంఘంలో ఏది దేవుడు అంగీకరించాడో, ఏది ఆయన అంగీకరించలేదో క్రొత్త నిబంధన తేటపరచింది. ఆది క్రైస్తవులు ఎలా ఆరాధించారో మనం ఊహించనవసరం లేదు. ఎందుకంటే అంగీకార యోగ్యమైన ఆరాధన మోడల్ బైబిల్లో దాఖలు చేయబడింది.

క్రొత్త నిబంధనలో, క్రైస్తవులు వారంలో మొదటి దినమైన ఆదివారాన కూడు కున్నారు. ఇది ప్రభువు మృతులలోనుండి లేపబడిన దినం. ఆదివారాన, ఆది క్రైస్తవులు ఆరాధించడానికి కూడి వచ్చినప్పుడు, ఆయన మరణ పునరుత్థానాలను జ్ఞాపకం చేసికొనడానికి ప్రభువైన యేసు ఏర్పాటు చేసిన రాత్రి భోజనంలో పాల్గొంటారు. ఈ రాత్రి భోజనాన్ని వారు ప్రతి ఆదివారం తీసికొన్నట్టు తేటగా ఉంది. అది “ప్రభురాత్రి భోజనం” (1 కొరింథీయులకు 11:20), ప్రతి ప్రభువు దినాన తీసికోబడుతుంది. హెబ్రీయులకు 10:25; 1 కొరింథీయులకు 11:22; 16:1, 2; మరియు అపొస్తలుల కార్యములు 20:7లను జాగ్రత్తగా చదువు. ప్రభురాత్రి భోజనాన్ని ఆచరించడంలో, ప్రభువు యొక్క ఆదేశాలను మరియు అపొస్తలుల కార్యాలలో క్రైస్తవుల మాదిరిని అనుసరించాలి.

ప్రతి ఆదివారం, క్రీస్తుకు విధేయులైనవారు ఆరాధనకు కూడాలి. మీరు పాడి, ప్రార్థించి, దేవుని వాక్యాన్ని పఠించాలి (అపొస్తలుల కార్యములు 2:42; ఎఫెసీయులకు 5:19, 20; కొలొస్సయులకు 3:16లను చూడు). ఆరాధన కార్యక్రమంలో ఏదో ఒక చోట ప్రభురాత్రి భోజనం చేయాలి, మరియు ప్రతి క్రైస్తవుడు ప్రభువు పని నిమిత్తం కానుకలు సమర్పించాలి. సంఘం ఆరాధనకు కూడినప్పుడు, తాను వర్ధిల్లిన కొలది యివ్వడానికైన అవకాశాన్ని క్రొత్త నిబంధన బోధించినట్టు చేయాలి (1 కొరింథీయులకు 16:1, 2). ఇది ఆరాధనను వ్యక్తపరచడమని గుర్తుంచుకొని భక్తిపూర్వకంగాను, సంతోషంగాను చేయాలి. అలా యివ్వబడిన కానుకలు సంఘ పని నిమిత్తం వినియోగించాలి. పోగుచేయబడిన డబ్బు ఎలా వాడాలో ఒక వ్యక్తి తీర్మానం కాక, సంఘంగా గుంపు తీర్మానం చేయవలసి ఉంటుంది.

ఆరాధనా కార్యక్రమం ఏలాగు ఏర్పాటు చేసినా, పాటలు పాడడం, ప్రార్థించడం, దేవుని వాక్యాన్ని పఠించడం, ప్రభురాత్రి భోజనం, కానుకలు అనేవి క్రమబద్ధంగా

జరగాలి. బైబిలు పఠనానికి, ప్రార్థనకు, పాడుటకు తోటి క్రైస్తవులు యితర సమయాల్లో కూడుకొన కోరవచ్చు. సహోదరులు కూడి ఆరాధించుతూ ఒకరినొకరు ప్రభువునందు బలపరచుకొనడమనేది ప్రాముఖ్యం.[1]

---

సూచన

[1]Adapted from Truth for Today World Mission School, *Becoming a Faithful Christian,* 3d ed. (Searcy, Ark.: Truth for Today World Mission School, 2006), 250-54.

# తుది పలుకు

నా స్నేహితుడు హాస్యమైన పద్యాలు వ్రాస్తాడు. "నా తలలో, నా పద్యాలు ఎల్లప్పుడు ఉల్లాసం గలవైయుంటాయి, కాని నేను దాన్ని ఎంత త్వరితంగా చేసినా, నేను వాటిని పేపరుమీద పెట్టే సమయానికి, దానిలో ఉన్న రసము బయటికి వస్తూనే ఉంది" అని అతడు ఒకసారి నాతో చెప్పాడు. పేరుగాంచిన చిత్రకారుడు ఈ విధంగా చెప్పాడు: "దృశ్య రూపం నిర్మాణానికి ఎల్లవేళలా ముందుగా వస్తుంది." ఈ రోమా పత్రిక వరుసకు నా దృశ్య రూపంలో ఏ నిశ్చయత లేదు, కాని దాన్ని పేపరు మీదికి తెచ్చేటప్పటికి, నేను సాధించాలనుకున్న దానికంటే చాల తక్కువగానే ఉంది. నేను చేయగలిగిందేదో అదే చేశాను, నేను దానితో తృప్తిపడాలి.

ఈ పనిలో నెలల కొద్ది ప్రయాసపడ్డాను, నేను యింకను ఫుల్‌టైమ్ ప్రీచ్ చేస్తున్నట్టయితే, ఈ మెటీరియల్‌ను నేనెలా ఉపయోగించాలో ఆలోచించాను. రోమా పత్రికలో చాలా మంచి మెటీరియల్ ఉంది. దానితో మన శ్రోతలను అలసిపోయేలా చేయవచ్చు. రోమా పత్రిక మీద సంవత్సరాల తరబడి విజయవంతంగా ఉపదేశించినట్టు చెప్పిన ప్రసంగీకుల మాటలను నేను విన్నాను. అయితే నా ప్రయాసను ప్రత్యేకమైన కాలానికి పరిమితి చేస్తాను – మూడు ఆరు నెలలకు మధ్య కావచ్చు. ఆదివారం ఉదయముల కొరకు నేను 13 పాఠాలను తీసికొంటాను. అదే కాలంలో, ఆదివారం ఉదయం పెద్దవాళ్ల క్లాసులో మూల వాక్యంలోని కష్టమైన భాగాలను చర్చిస్తాను. నా స్టడీకి నేను ప్రశ్నలను ఉపయోగించవచ్చు: "విశ్వాసంవలన మాత్రమే రక్షింపబడ్డామా?""దేవుని చట్టంనుండి క్రైస్తవులు స్వతంత్రులయ్యారా?"; "కొందరు వ్యక్తులు రక్షింపబడాలని ఫలాని వ్యక్తులు నశించిపోవాలని దేవుడు ముందుగా నిర్ణయించేనా?" ఆదివారం సాయంత్రాలు, ఈ పత్రిక యొక్క ప్రాథమిక సందేశాన్ని తెలిపానని నిశ్చయం చేసికొనడానికి 13 సహాయ పాఠాలు చెప్పుతాను. (ఈ సహాయ పాఠాలు బుధవారం సాయంత్రం గాని సంఘం కూడే యితర సమయాల్లో గాని చెప్పుతాను.)

రోమా పత్రిక స్టడీని నీవు, నేను ప్రారంభించగా, మనం కలిసి ప్రయాణం చేస్తున్నామని నేను చెప్పాను. ఇది ఆహ్లాదకరమైన ప్రయాణమైయుంటుందని అన్నాను, కాని మార్గంలో కొన్నిసార్లు యిబ్బందులుంటాయి. సవాలు చేసే ఆ యిబ్బందులను దాటి నిలిచి ఉల్లాసకరమైన కొన్ని దృశ్యాలను చూడగలిగావని నిరీక్షిస్తున్నాను. ఈ స్టడీవలన ఒక్క ఆత్మ దేవుని చేరువకు తేబడగలిగినట్టయితే, మన సమయం బాగా గడిపినట్టే ఔతుంది.

డేవిడ్ రోపర్